క్లుప్తంగా

ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే వరకు సమ్మె ఆగదు

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు పూర్తిగా కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యేవరకు సమ్మె ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, వసంత, ముంతాజ్ బేగం, నిర్మల, సంధ్య, లక్ష్మి, స్వప్న, శ్యామ్, అనసూర్య, మమత, వాణి పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలి

మోటకొండూర్: మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి నిరవధిక సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆడెపు అనిత, వంగపల్లి కేతమ్మ, బుంగంపట్ల యాదగిరి, అరుణ, మల్లం సంధ్య, సరిత, మణెమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాషువా కవిత్వం స్ఫూర్తిదాయకం

మోత్కూరు : జాషువా కవిత్వం స్ఫూర్తిదాయకమని ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు అన్నారు. గుర్రం జాషువా 128వ జయంతిని పురస్కరించుకొని ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జాషువా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుమిడెల్లి వెంకన్న, ఉపాధ్యక్షుడు వారాల యాదగిరి, గాదె వెంకటేశ్వర్లు, దబ్బెటి సోంబాబు, టి.ఉప్పలయ్య, కూరెళ్ల యాకస్వామి, బయ్యని రాజు, బాబుచారి పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు మంగ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమ్మెలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు బబ్బూరి పోశెట్టి, ఆశా వర్కర్ల యూనియన్ మండల కమిటీ అధ్యక్షురాలు తంగడపల్లి అండాలు, మంద మంజుల, బలం శోభ, శ్రీరాముల మహేశ్వరి, సుధగాని సావిత్రి, దొంత మంజుల పాల్గొన్నారు.

చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన

భువనగిరిరూరల్ : తమ సమస్యల పరిష్కారం కోసం ఆశా కార్యకర్తలు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగుని లలిత మాట్లాడుతూ ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పల్లెర్ల జ్యోతి నాయకురాలు శోభా, సంతోషా, సౌభాగ్య, అలివేల, సుజాత, పద్మ, పావని, బాలమణి, వనజ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

మోత్కూరు : దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కేఆర్ భవన్‌లో గురువారం సీపీఐ మోత్కూరు మండల పార్టీ కౌన్సిల్ సమావేశం పులకరం మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కాకుండా నిరుపేదలైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, చాపల అంజయ్య, బుషిపాక నరసింహ, మొగుళ్ల తిరుపతిరెడ్డి, దొండ రాములు, పోచం కన్నయ్య, తొంట మాధవి, చేతరాశి సత్తయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన చిత్తాపురం గ్రామస్తులు

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామస్తులు గురువారం సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదాపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ కందాడి శ్రీనివాస్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లభోలు నరసింహ , రాచమల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అక్టోబర్ 4న అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు నిర్వహించ తలపెట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు హుండీ లెక్కింపు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని శ్రీ లింగ బస్వేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామన్నపేటలో అభివృద్ధి పరుగులు

- నేడు రూ.10 కోట్ల పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన
- హాజరుకానున్న మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



పునర్నిర్మాణం చేయనున్న చెన్నకేశవ ఆలయం



బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : పాత నియోజకవర్గం, తాలుకా కేంద్రమైన రామన్నపేట కొత్తరూపును సంతరించుకుంటోంది. సుమారు రూ.10 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. మంత్రుల పర్యటనను విజయవంతం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ, అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

అభివృద్ధి పనులు ఇలా..

- ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి భవనాలు శిథిలావస్థకు చేరాయి. భవనాల పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. వార్డుల్లోకి వర్షపు నీరు చేరుతుంది. నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల రూ 5.50కోట్లు మంజూరు చేసింది.
- పాతబస్టాండ్ ఆవరణలో పురాతనమైన శ్రీ చెన్నకేశవ ఆలయం జీర్ణోద్ధరణకు చేరింది. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం రూ.2.50 కోట్లు మంజూరు చేసింది.
- ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరయ్యాయి. వాటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.40లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులు, రూ.25 లక్షలతో ఆధునీకరించిన ఉప కోశాధికారి కార్యాలయా (ఎస్టీఓ)న్ని మంత్రులు ప్రారంభించనున్నారు.
- ప్రస్తుతం మండల కేంద్రంలో చిట్యాల – భువనగిరి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే రూ.2.50కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, ఆర్టీసీ కాంప్లెక్స్, రూ.16లక్షలతో ప్రాంతీయ పశువైద్యశాల భవనం నిర్మించారు.

జూనియర్ కళాశాల మైదానంలో సభ

మంత్రుల పర్యటన సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు వేల మందితో సభ నిర్వహించేందుకు పార్టీ యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. మంత్రుల పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పట్టణాలకు దీటుగా అభివృద్ధి



నకిరేకల్, చిట్యాల మున్సిపాలిటీలకు దీటుగా రామన్నపేటలో అభివృద్ధి జరుగుతుంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటున్నా. సీఎం కేసీఆర్, మంత్రుల సహకారంతో రామన్నపేట పట్టణ అభివృద్ధికి రూ.రూ.20 కోట్ల నిధులు తీసుకువచ్చాను. పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా.

– చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్యే, నకిరేకల్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



గుడిమల్కాపురంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రూ.29.80కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్లు జక్కిడి జంగారెడ్డి, ఎంపీడీఓ రాములు, లక్ష్మయ్య, కూసుకుంట్ల సత్తిరెడ్డి, దోనూరి జైపాల్ రెడ్డి, కట్టెల భిక్షపతి, వీరమళ్ల వెంకటేశం, మన్నె ఇంద్రసేనారెడ్డి, చిత్రసేనారెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ అన్నారు. గురువారం రామన్నపేట సదాశివాలయం, కుర్మసంఘం వద్ద ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేసి తీరుతుందన్నారు. ఆయనవెంట సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, మిర్యాల మల్లేశం, మోటె మహేష్, క్రాంతి, నరేష్, బట్టి సంతోష్, రంజిత్, నర్సింహ, ప్రమోద్ బద్రీ అనిల్, జమ్మి నరేష్ లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయాలి

వలిగొండ : గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారన్నారు. గ్రామ సభలు నిర్వహించకుండానే ఏకపక్షంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, గర్దాసు నరసింహ , శ్రీశైలం రెడ్డి, కూర శ్రీనివాస్, రామచందర్, సత్తిరెడ్డి, ఆంజనేయులు, వెంకటరెడ్డి, యాదయ్య, చంద్రమౌళి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు పలువురి మద్దతు



ఆలేరురూరల్ : ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఆలేరురూరల్ : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కారక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ సీఐటీ యూ మండల కార్యదర్శి సంగీ రాజు, కలమ్మ, లక్ష్మి, కొరుటూరి బాలమణి, విజయ, సంపూర్ణ, పద్మ, శారద, స్వర్ణలత, అనురాధ, ఉపేంద్ర, సరిత, నర్సమ్మ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధగాని హరి శంకర్ గౌడ్ అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు గురువారం ఆయన తన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు తిరుమల కృష్ణా గౌడ్, ఎలబోయిన రవి శంకర్, పాముల పర్తి నరేష్, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు ధనమ్మ, కీసరి సంతోష్ రెడ్డి,దీరావత్ తార్య, చీరాల విక్రాంత్ రెడ్డి,,పరిద మహేష్, ప్రమీల పాల్గొన్నారు.

రాజాపేట : అంగన్‌వాడీ ఉదోయగుల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు గురువారం ఆయన తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలన్నారు. నిరసన ఖర్చుల కోసం రూ.10వేల విరాళాన్ని ఆయన అందజేశారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



యాదగిరిగుట్ట : సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, యాదగిరిగుట్ట మండల ఇన్‌చార్జ్ పల్లెపాటి సత్యనారాయణ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన బూత్ లెవల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భువనగిరి శ్యాంసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, రచ్చ శ్రీనివాస్, బెలిదే అశోక్, రాయగిరి రాజు, తాళ్ళ భాస్కర్‌రెడ్డి, రంగ సత్యనారాయణ, గౌలికార్ జవహర్‌లాల్, చంద్రమౌళి, రాజమణి, వసంత, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

బొమ్మలరామారం : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మండల ప్రవాస్ యోజన విస్తారక్ సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, కృష్ణా గౌడ్, రవి శంకర్, నరేష్, ధనమ్మ, కీసరి సంతోష్ రెడ్డి, ధీరావత్ తార్య, విక్రాంత్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఏడీఓ ఎం.సాయికుమార్

మోత్కూరు : చేనేత పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడీఓ ఎం.సాయికుమార్ అన్నారు. గురువవారం చేనేత సహకార సంఘం భవనంలో 71వ వార్షిక మహా సభను సంఘం అధ్యక్షుడు జెల్ది రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూలుపై 40 శాతం సబ్సిడీని నేరుగా నేత కార్మికుల అకౌంట్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, మేనేజర్ వేముల నర్సయ్య, స్ఫూర్తి చైర్మన్ మంచె గోవర్ధన్, మాజీ మేనేజర్ శ్రీపతి సత్యనారాయణ, లక్ష్మ య్య, నర్స య్య, రాములు, రాములు, మహేశ్వరం మురళి, సాయమ్మ, ధనమ్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని ప్రొద్దుటూరుకు చెందిన బత్తుల శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి మృతిచెందాడు. గీతకార్మిక సహకార సంఘం కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలొ పల్సం బాలయ్య గౌడ్, కాటేపెల్లి వెంకులు గౌడ్, గంగాపురం లింగస్వామి గౌడ్ ,బురకల కుమార్ గౌడ్ , గునిగంటి బాలరాజ్ గౌడ్, పల్సం మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

మోత్కూరు : అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డు ఇందిరానగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దాసరి చంద్రయ్యను గురువారం ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్ పరామర్శించారు. అనంతరం రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి దాసరి నరేష్, సాయికుమార్, కో ఆర్డినేటర్ దాసరి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణేశ్ నిమజ్జన వేడుకలు

జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో గురువారం వినాయక శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువుల్లో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మోత్కూరు : గణేశ్ నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు



చౌటుప్పల్‌లో..



రాజాపేటలో..

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



ఆలేరురూరల్ : భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) : భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న యువకులు

భువనగిరిటౌన్ : భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని బీసీ బాలుర కళాశాల వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్, ఎస్ఎఫ్ఐ నాయకులు రామోజీ రమణ, బాడీ సాయి, రాజకుమార్, కృపాకర్ శ్రీకర్, వెంకటేష్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, సారంగపాణి, నిఖిల్, నాగేందర్, క్రాంతి, శివ, రవితేజ, అఫ్జల్, కొండల్, దేవేందర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్టీ హాస్టల్ విద్యార్థులతో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరేష్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గణేష్,నాగరాజు, కంతి విక్రమ్, ప్రణయ్, విప్లవ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శివాజీ యూత్ క్లబ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షుడు కోరె మల్లేశం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, మజ్జిగ రామనర్సయ్య, బత్తిని నరేష్, ఎండీ నసీర్, భాషబోయిన నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో గురువారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పట్టణ ప్రధానకార్యదర్శి శివ, సాయి, సూరిబాబు, సతీష్, మోక్షజ్ఞ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని రామారం గ్రామంలో భగత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, నరేష్, సురేష్, నర్సిరెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, ఆంజనేయులు, బాబు, మహిపాల్‌రెడ్డి, ఆశయ్య, ప్రవీణ్, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, బేజాడి కుమార్, అంజయ్య, దేవయ్య, స్వామి, దేశిరెడ్డి, సిద్దులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మోత్కూరు : ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించి రాబోయే ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తీసుకరావడమే లక్ష్యంగా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడిగా సీత సుధాకర్, ప్రధానకార్యదర్శిగా జినుకల జయసూర్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్ మోటె రజిత రాజు, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కుడికాల సృజన, వెంకటేష్, కుక్క కుమార్,వంగూరి పాండు, వేముల పాండు, రాజారమేష్, గుండు ఉప్పలయ్య, బిట్ల గణేశ్, కీర్తి సంజీవ, గ్యార సందీప్, జినుకల కుమార్, బిజిలి కుమార్, శ్రీనివాస్, చందు, గుండు నవీన్, కూరపాటి బాబు, సిద్దేశ్వర్, నగేశ్, అరుణ్, ప్రకాశ్, శేఖర్, మూశం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం

మోత్కూరు : మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ జోడో – బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై గురువారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కారుపోతుల వెంకన్న, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అవిశెట్టి కిరణ్, ఎర్రసానిపల్లి సందీప్, నిమ్మల శ్రీనివాస్ యాదవ్, బందెల రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి రాజాలు, తాళ్ల రాము, తొంటా నరేష్, శ్రీనాథ్, అవిశెట్టి అవిలుమల్లు, ఉయ్యాల అంజయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీర్ల అయిలయ్య

రాజాపేట : బీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బేగంపేట గ్రామానికి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, రాంజీ నాయక్, బొంత సుధాకర్, ఇంజ నరేష్, బైర పాండు, బాబు, మోటె బాలమల్లేశం, కళ్లెం పాండు, రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కరపత్రం ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 30న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నిర్వహించ తలపెట్టిన జీపు జాతాకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, అవ్వారు రామేశ్వరి, దోనూరు నిర్మల, కల్లూరి నాగమణి, బత్తుల జయమ్మ, దొడ్డి అండాలు, ఎండీ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

వలిగొండ : గర్భిణులు, బాలింతలు పౌష్టికారం తీసుకోవాలని రామన్నపేట సీడీపీఓ శైలజ అన్నారు. గురువారం మండలంలోని లోతుకుంట అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీవాణి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పోస్టు కార్డు ఉద్యమం

రాజాపేట : వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు పుల్లంగారి సిద్దయ్య, దామోదర్, సుదర్శన్, జ్ఞానేందర్, దేవి లక్ష్మయ్య పాల్గొన్నారు.

క్షతగాత్రులకు పరామర్శ

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 25న మండల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన మహిళలను గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఆయనవెంట ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, సర్పంచ్ దుర్గం స్వప్ననరేశ్, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, సీతవెంకటేశం, దుర్గం రాజు, దుర్గం శివ పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాలువ పనులు పూర్తిచేయాలి

రామన్నపేట : ధర్మారెడ్డిపల్లి కాలువ పనులను పూర్తి చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య, రైతు సంఘం నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇరవై ఏళ్లు కావస్తున్నా పనులు పూర్తికాక పోవడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని కొలనుపాక రోడ్డులో పాత మున్సిపాలిటీ స్థలంలోనే నూతన భవవ నిర్మాణానికి గురువారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య స్థల పరిశీలన చేశారు. ఈ నెల 30న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవివెంకటేష్, పుట్ట మల్లేషం, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, మల్లేషం, బాలకిషన్ పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌గా పాశం విష్ణువర్ధన్

అడ్డగూడూరు : మండలంలోని గ్రంథాలయ చైర్మన్ గా మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన పాశం విష్ణువర్ధన్ రావును నియమిస్తూ గురువారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నియామకపత్రాలు అందజేశారు. గంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడిగా వాకిటి అనంతరెడ్డి

వలిగొండ : మండలంలోని అరూరుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వాకిటి అనంత రెడ్డిని డీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ గురువారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కందాల రామకృష్ణారెడ్డి, మర్రి నర్సింహ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

మహిళా విభాగం అధ్యక్షురాలిగా దీప

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ఆలేరు మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొల్లూరు గ్రామానికి చెందిన గ్యాదపాక దీపను నియమిస్తూ గురువారం కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

టికెట్ ఇప్పించాలని వినతి

రామన్నపేట : నకిరేకల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య గురువారం పార్టీ ఎలక్షన్ కమిటీ కన్వీనర్ ఈటెల రాజేందర్‌ను కోరారు. గురువారం హైదరాబాద్ ఈటెలను కలిసి తన బయోడేటాను అందజేశారు. ఆయనవెంట పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య, పిట్టల అశోక్ మండల ప్రధానకార్యదర్శి శానగొండ మల్లికార్జున్, బట్టె రమేష్, నర్సింహ ఉన్నారు.

ట్రాక్టర్‌పై నుంచి కిందపడిన వినాయక విగ్రహం

భువనగిరి: పట్టణంలోని హనుమాన్‌వాడ నుంచి బుధవారం రాత్రి ట్రాక్టర్‌పై శోభాయాత్రగా బయల్దేరిన భారీ వినాయక విగ్రహం పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే ఒక్కసారిగా పక్కకు ఒరుగుతూ కిందపడింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే పోలీసులు స్థానికుల సహాయంతో విగ్రహాన్ని యథావిధిగా ట్రాక్టర్ పైకి ఎక్కించారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

ఆలేరురూరల్: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతిచెందింది. ఈ ఘటన ఆలేరు మండల కేంద్రంలోని మందనపల్లి గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామ సర్పంచ్ కోటగిరి పాండరికి చెందిన గేదె ఆయన వ్యవసాయ బావి దగ్గర మేత మేస్తుండగా పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వల్లే ఈ ప్రమాదం జరిగిందని బాధితుడు ఆరోపించాడు.